# మహనీయుల ఆశయాలను నెరవేర్చాలి



నిర్మల్‌అర్బన్: గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి, కలెక్టర్

- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, నాయకులు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2 : యువత మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను నెరవేర్చాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని సోమవారం నిర్మల్‌లో ఘనంగా నిర్వహించారు. గాంధీ కూరగాయల మార్కెట్‌లోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ వరుణ్ రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ఎంతో కృషి చేశారని అని అన్నారు. గాంధీ పార్కు అభివృద్ధికి నిధులు వెచ్చిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కమిషనర్ రాజు, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేదర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, పాకాల రాంచందర్, దేవరకోట ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, మాజీ చైర్మన్ ఆమెడ కిషన్, కౌన్సిలర్లు గండ్రత్ రమణ, విజయలక్ష్మీపోశెట్టి, బిట్లింగ్ నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ టౌన్, అక్టోబర్ 2 : నిర్మల్ కలెక్టరేట్ సమీకృత భవనంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్, స్వచ్ఛతే సేవ కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, ఎఫ్ఎసీఎస్ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, ఆర్డీవో రత్నాకల్యాణి, ఏఎంసీ వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

### గాంధీ మార్గంలోనే బంగారు తెలంగాణ

ఉట్నూర్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే సహకారం దిశగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో గాంధీజీ జయంతి ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్‌తో కలిసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, జీవ వైవిధ్య కమిటీ సభ్యుడు మర్సుకోల తిరుపతి, నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 2 : గాంధీజీ సిద్ధాంతాలు యువత ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. జాన్సన్ నాయక్ నివాసంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న, కడెం జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు కావలి సంతోష్, రాథోడ్ రాము నాయక్, కొక్కుల ప్రదీప్, బలగం రమేశ్, సాబీర్ పాషా, సల్ల వంశీ, ఎనుగుల రాజేశ్, అంగార్ నవీన్, ఎడ్ల రాజన్న, షేక్ షఫీ పాల్గొన్నారు.

### గాంధీజీ ఆశయ సాధనకు కృషి

ఎదులాపురం, అక్టోబర్ 2 : గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జైలులో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కలెక్టర్, జిల్లా అదనపు సెషన్ జడ్జి , అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు కలెక్టర్, న్యాయమూర్తి బహుమతులు అందజేశారు. అంతకుముందు జైలు పరిసరాలను వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీసీఆర్ కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి, జిల్లా జైలు పర్యవేక్షకుడు అశోక్ కుమార్, డీఎస్పీ వీ ఉమేందర్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, డీపీఆర్వో విష్ణువర్ధన్, న్యాయవాదులు గంగారాం, ఉమేశ్‌డొలే, జైలు సిబ్బంది ,ఖైదీలు పాల్గొన్నారు.

### గాంధీజీ కలలను సాకారం చేసే దిశగా సీఎం కేసీఆర్ పాలన

ఎదులాపురం,అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ కలలను సాకారం చేసే దిశగా సీఎం కేసీఆర్ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని ఆదిలాబాద్‌లోని గాంధీ చౌక్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సంఘం నేతలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా గాంధీ చౌక్ అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే గాంధీపార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేశ్, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, కౌన్సిలర్లు బండారి సతీశ్, అశోక్ స్వామి, నాయకులు మెట్టుప్రహ్లాద్, రాంకుమార్, జంగుపటేల్, కుమ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం :గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్, న్యాయమూర్తులు, అధికారులు



గాంధీపార్కులో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



ఉట్నూర్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

# అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ఎదులాపురం, అక్టోబర్ 2 : అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లోని తిర్పెల్లి కబరస్తాన్‌లో రూ.65 లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యేను స్థానికులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జహీర్ రంజానీ, కౌన్సిలర్ సాయి ప్రణయ్, బీఆర్ఎస్ నాయకులు యూనిస్ అక్బానీ, సాజీదుద్దీన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిర్మల్ అర్బన్: మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2 : సర్కారు, ఐకేఆర్ సారు వెంటనే మేము ఉంటామని నిర్మల్‌లోని మంజులాపూర్ కాలనీకి చెందిన యాదవ సంఘం సభ్యులు బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి శనిగారపు నరేశ్, అయిండ్ల పోశెట్టి ఆధ్వర్యంలో చేరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో వారికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### రైతుల ఇక్కట్లు తొలగించడానికే గోదాంలు

లక్ష్మణచాంద, అక్టోబర్ 2 : రైతుల ఇక్కట్లు తొలగించడానికే ప్రభుత్వం గోదాంలను నిర్మిస్తున్నదని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం బోరిగాం గ్రామంలో రూ.23 కోట్ల 50 లక్షలతో నిర్మించిన 20 వేల మెట్రిక్‌టన్నుల సామర్థ్యం గల గోదాంలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఇక్కట్లు తొలగించడానికి ప్రభుత్వం బోరిగాంలో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించిందన్నారు. నిర్మల్ జిల్లా మొత్తం ఒక లక్షా 11 వేల 660 మెట్రిక్ టన్నుల గోదాంలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆలూర్ సమీపంలో మరో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గోదాం నిర్మాణం ద్వారా స్థానికంగా 150 మందికి ప్రత్యక్షంగా, మరో 200 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, జేసీ కిశోర్ కుమార్, గోదాంల శాఖ ఆర్ఎం శ్రీహరి, మేనేజర్ శివరాం కృష్ణ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి అడ్వాల రమేశ్, ఎంపీటీసీ గుజ్జారి గణేశ్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శేఖర్, నాయకులు అర్జున్ రెడ్డి, జహీరొద్దీన్ పాల్గొన్నారు.

### పూలాజీ బాబా బోధనల ఆలయం ప్రారంభం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2 : నిర్మల్ పట్టణం ప్రియదర్శినగర్ కాలనీలోని పరమహంస సద్గురు పూలాజీబాబా సిద్ధేశ్వర్ సంస్థాన్ ఆత్మజ్ఞాన బోధనల ఆలయాన్ని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, అల్లోల మురళీధర్ రెడ్డి, పాకాల రాంచందర్, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



బోథ్: జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

బోథ్, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ హయాంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌఠ(బీ) గ్రామంలోని కొత్త కాలనీతో పాటు పలుచోట్ల గణనాథులకు సోమవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఏదో రూపకంగా లబ్ధి చేకూరుతుందన్నారు. పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, కులవృత్తుల వారికి ప్రోత్సాహం, తదితర పథకాలు నేరుగా అందుతున్నాయన్నారు. గ్రామాలు సైతం అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, డాక్టర్ స్వామి, ప్రమోద్, మల్లెపూల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన శ్రీరాం యూత్ సభ్యులు

కౌఠ(బీ) గ్రామానికి చెందిన శ్రీరాం యూత్ సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో పార్టీలో చేరారు. 30 మంది యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జాదవ్ అనిల్ గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన శ్రీరాంయూత్ సభ్యులు ప్రతినబునారు.

### తెలంగాణ వచ్చాకే గ్రామాలు అభివృద్ధి

నేరడిగొండ, అక్టోబర్ 2 : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాకే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఇచ్చోడ పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్‌సింగ్, నాయకులు మహేందర్‌రెడ్డి, గులాబ్‌సింగ్, లచ్చన్న , రాథోడ్ సురేందర్, నారాయణ, ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.